అష్రఫ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మే 8 : పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఏర్పర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని చిన్న దర్గా ముతవల్లి సయ్యద్ అమ్జద్ అలీ కుమారుడు అష్రఫ్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 565 మార్కులు సాధించడంతో గురువారం మాజీ ఎమ్మెల్యే విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో రమావత్ రమేశ్, ఖాదర్‌బాబా, మకాం చంద్రమౌళి, పొట్ట మధు, ఎస్‌కె. జమీర్‌బాబా, గండూరి లక్ష్మణ్, బాబా, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టయోటా షోరూమ్ ప్రారంభం

టాయోటా కార్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, మే 8 : మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టోయోటా కారు షోరూమ్‌ను గురువారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మార్కెటింగ్ వైస్ ప్రసిడెంట్ పాములపర్తి ప్రశాంత్, టీకేఎం ఫీల్డ్ సెల్స్ మేనేజర్ అవతార్‌సింగ్, షోరూమ్ మేనేజర్ విష్ణుకాంత్, బాలకృష్ణారెడ్డి, నందు, ఇంతియాజ్ పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

గుర్రంపోడులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్

గుర్రంపోడు, మే 8 : లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నా రు. మండల కేంద్రం తోపాటు కొప్పోలు గ్రామంలో ఎరువుల దుకాణాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్ గల విత్తన విక్రయ డీలర్ల వద్ద నుంచి మాత్రమే రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రశీదులు పొంది భద్రపర్చుకోవాలని రైతులకు సూచించారు. లైసెన్స్ లేకుండా గ్రామాల్లో పత్తి విత్తనాలు విక్రయించే వారి సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఎరువుల దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో 473 మెట్రిక్ టన్నుల యూరియా, 147 మెట్రిక్ టన్నుల డీఏపీ, 43 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి వెంట ఏఓ కంచర్ల మాధవరెడ్డి, విస్తరణాధికారులు ఉన్నారు.


వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

పెద్దవూర, మే 8: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో మందులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రోగుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, మండల వైద్యాధికారి నగేశ్ ఉన్నారు.

వార్షిక సర్వసభ్య సమావేశము నోటీసు

నాగార్జున పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరపతి సంఘం లి. సభ్యులకు తెలియజేయునది ఏమనగా తేది 24 మే 2025 న సంఘం యొక్క యూనిట్ ఆఫీస్ రవీంద్రనగర్, నల్లగొండ నందు ఉదయం 11 : 00 గంటలకు నిర్వహించబడు వార్షిక సర్వసభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా మనవి. ఇట్లు..

కార్యనిర్వహణాధికారి

చేపల పెంపకంతో ఉపాధి : వెంకట్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, మే 8 : వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్న చేపల పెంపకం ద్వారా రైతులు స్వయం ఉపాధి పొందాలని సూర్య హాస్పిటల్ ఎండీ పాల్వాయి వెంకట్‌రెడ్డి అన్నారు. వద్దిపట్లకు చెందిన నగేశ్‌కు చెందిన వ్యవసాయం పొలంలో గల ఆక్వా చేపల ట్యాంకులో గురువారం ఆయన చేప పిల్లలను వదిలి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధక్షు ఎనాయకులు, బోడియానాయక్, జక్కల వెంకటయ్య,శంకర్, యల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

- జన్మదిన శుభాకాంక్షలు
- పొలిటికల్
- స్వదేశాగమనం
- లీగల్ ప్రకటనలు
- క్లాసిఫైడ్స్
- పదవీ విరమణ
- ప్రారంభోత్సవం
- శ్రద్ధాంజలి
- సినిమా
- వివాహ మహోత్సవం
- షష్టిపూర్తి మహోత్సవం

మరియు

- అన్ని శుభకార్యాలు

నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.

సెల్: 9182777625
నల్లగొండ : 9182 777 635
నకిరేకల్ : 9182 777 635
సూర్యాపేట : 9182 777 630
మిర్యాలగూడ : 9182 777 059
యాదాద్రి భువనగిరి : 9182 777 638
కోదాడ : 9182 777 630
హుజూర్‌నగర్ : 9182 777 059
హాలియా : 9182 777 059
దేవరకొండ : 9182 777 635
చౌటుప్పల్ : 9182 777 638

దామెరభీమనపల్లిలో మంచినీటి సమస్య పరిష్కారం

● మోటారుకు మరమ్మతులు చేయించిన అధికారులు

మర్రిగూడ : దామెరభీమనపల్లిలో బోరు మోటారుకు మరమ్మతులు చేయిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

మర్రిగూడ, మే 8 : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో తాగునీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోరుకు పైపును అమర్చి బిందెలు, బకెట్‌లతో మహిళలు నీళ్లు మోస్తూ ఇబ్బందులు పడుతూ అవసరాలు తీర్చుకుంటున్నారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా సరిగా రావడం లేదని, సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని కోరగా, గ్రామపంచాయతీ ఖాతాలో డబ్బులు లేవని సమాధానం చెప్పాడు. గ్రామస్తులు పడుతున్న తిప్పలను వివరిస్తూ గురువారం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'బోరు రిపేరుకూ పైసల్లేవు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు హుటాహుటిన పంచాయతీ అధికారులకు ఫోన్ చేసి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి శంకర్‌తో కలిసి బోరు మోటారుకు మరమ్మతులు చేయించి బిగించారు. నీటిని ట్రయల్ చేసిన తర్వాత ఇండ్లకు సరఫరా చేసి సమస్యను పరిష్కరించారు. గ్రామ పంచాయతీ బోర్లతో పాటు మిషన్ భగీరథ ద్వారా కూడా నీటిని డిమాండ్ మేరకు అందిస్తామని ఏఈ హామీ ఇచ్చారు.

లోక్యానాయక్‌కు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

లోక్యానాయక్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మే 8: పట్టణంలోని ఏడుకోట్ల తండాకు చెందిన ధీరావత్ లోక్యానాయక్ ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకోని ఆయన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం లోక్యానాయక్‌ను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు మందులు వాడి, ఆరోగ్య నియమాలను పాటించాలని సూచించారు. ఆయన వెంట మాలోతు శ్రీనునాయక్, సీతారాములునాయక్, భీక్యానాయక్, శ్యామ్, కిషన్ పాల్గొన్నారు.

నకిరేకల్ టూ ఉప్పల్‌కు బస్సు ప్రారంభం

శాలిగౌరారంలో జెండా ఊపి బస్ సర్వీసును ప్రారంభిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, మే 8 : టీజీఆర్టీసీ ఆధ్వర్యంలో నకిరేకల్ టూ ఉప్పల్ వయా శాలిగౌరారం మీదుగా వెళ్లే నల్లగొండ డిపోకు చెందిన బస్సును గురువారం మండల కేంద్రంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఎం జాన్‌రెడ్డి, డీఎం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్ ఉన్నారు.

న్యాయం చేయాలని అత్తాకోడళ్ల దీక్ష

న్యాయం చేయాలని మల్లేశ్ ఇంటి ముందు దీక్ష చేస్తున్న అత్తాకోడళ్లు, ఐద్వా సంఘం సభ్యులు

నార్కట్‌పల్లి, మే 8 : తండ్రీకొడుకులు తమ భార్యలను ఇంటి నుంచి వెళ్లగొట్టగా న్యాయం చేయాలని ఇంటి ఎదుట దీక్షకు దిగిన ఘటన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బద్దుల మల్లేశ్ నల్లగొండ ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మల్లేశ్ మొదటి భార్య అనారోగ్యంతో మృతి చెందగా.. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన యాదమ్మను 12 ఏండ్ల క్రితం రెండో పెండ్లి చేసుకున్నాడు. వివాహానికి ముందు చెప్పిన విధంగా యాదమ్మకు ఇంట్లో తగిన ప్రాధాన్యం ఇవ్వట్లేదని, ఆస్తి వాటా విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరుగడంతో యాదమ్మను మల్లేశ్ ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. ఇదిలా ఉండగా మల్లేశ్ మొదటి భార్య రెండో కుమారుడైన బద్దుల మహేశ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. మహేశ్‌కు విజయవాడకు చెందిన దుర్గామల్లీశ్వరితో నాలుగేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 3 సంవత్సరాల కుమార్తె ఉంది. అయితే మహేశ్ జల్సాలకు అలవాటు పడి పాపను, తనను మానసికంగా వేధిస్తున్నాడని తాళలేక దుర్గామల్లీశ్వరి తల్లిగారింటికి వెళ్లిపోయింది. ఆ తరువాత మల్లీశ్వరిని తిరిగి ఇంటికి తీసుకెళ్లడం లేదని ఆరోపిస్తూ గురువారం తన మూడేండ్ల పాప, అత్త యాదమ్మతో కలిసి తండ్రీకొడుకుల తీరును నిరసిస్తూ నార్కట్‌పల్లిలో ఇంటి ముందు బైఠాయించారు. వీరికి ఐద్వా మద్దుతు తెలిపింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సరోజ, నాగమణి మాట్లాడుతూ వీరికి న్యాయం జరిగే వరకు ఐద్వా సంఘం అండగా ఉంటుందని తెలిపారు. తండ్రీకొడుకులు ఇంటికి తాళం వేసి పరారయ్యారని, అయినప్పటికీ వీరి దీక్ష కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. మల్లేశ్, మహేశ్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని అత్తా కోడళ్లకు, చిన్నారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు సుక్క లక్ష్మమ్మ, బాలనర్సమ్మ, లింగాల మల్లమ్మ, రేణుక, పార్వతమ్మ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ దినోత్సవం

జాన్ హెన్రీడూన్ హంట్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ పుల్లారావు

నీలగిరి, మే 8 : రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని స్థానిక రెడ్‌క్రాస్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హంట్ చిత్రపటానికి నివాళీలుర్పించారు. అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు మాట్లాడుతూ జాన్ హెన్రీడూన్ హంట్ జయంతి సందర్భంగా రెడ్‌క్రాస్ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ సూరెడ్డి సరస్వతి, కొప్పుల శ్రీలత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాములు, సిబ్బంది సద్దాం హుస్సేన్, నిర్మల, ప్రదీప్‌రెడ్డి. బ్లడ్ సెంటర్ సిబ్బంది యూత్ వలంటీర్స్ ఎన్నమళ్ల అంజయ్య, నేతి విప్లవకుమార్ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా న్యాయసేవాధికార సంస్థ

– సంస్థ కార్యదర్శి పురుషోత్తంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తంరెడ్డి

రామగిరి, మే 8 : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక కార్మిక చట్టాలున్నాయని, కార్మికులు తమ హక్కులకు భంగం కలగినప్పుడు న్యాయస్థానం ద్వారా వాటిని కాపాడుకోవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.పురుషోత్తంరెడ్డి సూచించారు. నల్లగొండలోని భారత ఆహార సంస్థలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎఫ్‌సీఐ మేనేజర్ కాశిరెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్‌రెడ్డి, ఎఫ్ఓఐ కార్మిక నాయకులు మాదగోని భిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన మహిళ పై కేసు

నీలగిరి, మే 8 : నల్లగొండ జిల్లా కోర్టులో మహిళలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన మహిళపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ కొలను శివ రాంరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. కోర్టులో స్వీపర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ. 50వేల చొప్పున 40 మంది వద్ద వసూలు చేసి పరారైనట్లు ఆయన తెలిపారు. బాధితులు ఎస్పీని ఆశ్రయించడంతో తమ స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు చేయాలని ఎస్పీ సూచించడంతో తిప్పర్తి, నల్లగొండ వన్‌టౌన్, టూటౌన్‌తోపాటు పలు స్టేషన్‌లో గాజుల జ్యోతిపై ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయా స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా ముందుకు వచ్చి సంబంధిత స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నీలగిరి, మే 8 : నల్లగొండలోని పానగల్ బైపాస్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం రాత్రి వ్యక్తి మృతి చెందాడు. నల్లగొండ టూటౌన్ ఎస్ఐ వై.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర గ్రామానికి చెందిన సుంద్రు రాఘవేంద్రరావు(24) పాలవ్యాన్‌కు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సత్తెనపల్లి మండలంలోని మర్రిచెట్టుపాలెంలో పాలు లోడ్ చేసుకుని హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి వెళ్తుండగా రాత్రి 10 గంటల ప్రాంతంలో పానగల్ బైపాస్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో పాల వ్యాన్ క్యాబిన్‌లో రాఘవేంద్రరావు చిక్కుకుని, తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు సాయి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాహనం బోల్తా.. డ్రైవర్ మృతి

నీలగిరి, మే 8 : నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి గ్రామ శివారులో కోళ్లఫారం వద్ద రోడ్డు పనులు చేస్తున్న వాహనం బోల్తా పడి గురువారం డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ డి.సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ-గద్వాల జిల్లా ఎక్తలాపురం గ్రామానికి చెందిన షెక్ మహబూబ్ హుస్సేన్(45) గుండ్లపల్లి గ్రామంలో రోడ్డు పనులు చేసే వాహనాలపై డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు పనులు చేస్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తా పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్యా రంజాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వేసవి శిక్షణా శిబిరాన్ని పరిశీలించిన ఎంఈఓ

చిట్యాల, మే 8 : మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాన్ని ఎంఈఓ సైదా నాయక్ గురువారం పరిశీలించారు. శిబిరంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఇండోర్ గేమ్స్, కంప్యూటర్ విద్య, డ్రాయింగ్, డ్యాన్స్ కార్యక్రమాలను పరిశీలించారు. విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా విద్యార్థులు నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదుగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేసవి శిక్షణ శిబిరం ఇన్‌చార్జి ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నవ్య ఉన్నారు.

డెకరేషన్ షాప్‌లో అగ్నిప్రమాదం

చందంపేట(దేవరకొండ), మే 8 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో అద్దెకు ఉంటున్న డెకరేషన్ దుకాణంలో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. బాధితుడు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించడతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఘటనలో శుభకార్యాలకు వినియోగించే సుమారు రూ.5లక్షల విలువైన డెకరేషన్ సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు వనం చంద్రమౌళి తెలిపాడు.

భారత ఆర్మీకి అభినందనలు

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, మే 8 : భారత ఆర్మీ మరోసారి తమ శౌర్యాన్ని చాటిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాకిస్తాన్ గుండెల్లో వణుకు పుట్టించిన ఈ ఆపరేషన్ భారత రక్షణ వ్యవస్థ శక్తిని ప్రపంచానికి చాటిందన్నారు. అలాగే ఈ చర్యలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న స్పష్టమైన, ధైర్యవంతమైన నిర్ణయాలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ దేశ ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

సాయి శ్రీవర్షిత్‌కు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల అభినందన

ఇటీవల విడుదలైన ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో మునుగోడు మండల కేంద్రానికి చెందిన దుబ్బ సాయి శ్రీవర్షిత్ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. కనగల్‌లోని మహాజ్యోతిబాపులే గురుకుల కళాశాలలో ఇంటర్ వృత్తి విద్యాకోర్సు(ఎంఎల్‌టీ) చదివిన సాయి శ్రీవర్షిత్ 991/1000మార్కులు సాధించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం మునుగోడులోని విద్యార్థి ఇంటికి వెళ్లి ఆయనను అభినందించి రూ.10వేలు నగదు పోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ దూరదృష్టితో ఏర్పాటు చేసిన గురుకులాలు రాష్ట్రంలో ఎందరో నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాయన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసి పుట్టిన ఊరు, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. సాయిశ్రీవర్షిత్‌కు తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని భరోసా ఇచ్చారు.

సాయి శ్రీ వర్షిత్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

కార్తీక్‌నాయక్‌కు ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

కార్తీక్‌నాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), మే 8 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న మండలంలోని గర్కనెట్ తండా మాజీ ఉప సర్పంచ్ సపావత్ కిశోర్‌నాయక్ కుమారుడు కార్తీక్‌నాయక్‌ను గురువారం ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి పరామర్శించారు. వైద్య సేవల గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

వేసవిలో ఆటవిడుపుగా సమ్మర్ క్యాంపు

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, మే 8 : వేసవిలో పోలీస్ కుటుంబాల పిల్లలకు ఆటవిడుపుగా ఉండాలని, ప్రత్యేకంగా చిన్ననాటి నుంచే విద్యార్థులకు వ్యాయామం, ఆటలపై శిక్షణ అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతో సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుమారు 100 మంది విద్యార్థులకు నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా యోగా, కరాటే, వాలీబాల్ వంటి క్రీడల్లో నైపుణ్యం కలిగిన వారితో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఎస్పీ రమేశ్, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు నూరప్పనాయుడు, సంతోశ్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రాజీవ్, ఆశోక్, పీఈటీ నాగరాజు, కరాటే మాస్టర్ వంశీ, యోగా మాస్టర్ కిషన్ కుమార్ ఉన్నారు.

అవసరమైన మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి

● డీఎల్పీఓ శంకర్ నాయక్

లెంకలపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీఓ శంకర్ నాయక్

మర్రిగూడ, మే 8 : గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మొక్కలను నర్సరీల్లో విరివిగా పెంచాలని దేవరకొండ డీఎల్పీఓ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని లెంకలపల్లి గ్రామ నర్సరీతో పాటు ఉపాధి హామీ పనులు, సెగ్రిగేషన్ షెడ్డు, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం చెల్లించే రూ.307 కూలీపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుల కోసం రిజిస్టర్ కేటాయించాలని, దాని ఆధారంగా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యదర్శులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ జీసీ మునయ్య, ఎంపీఓ రవికుమార్, పంచాయతీ సెక్రెటరీ ఉమాదేవి ఉన్నారు.

జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు ప్రణవి

తక్కెళ్లపల్లి ప్రణవి

తిరుమలగిరి(సాగర్), మే 8 : మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి కార్తీక్, విజయకుమారి కుమార్తె ప్రణవి జూనియర్ జాతీయ స్థాయి మహిళా విభాగ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ప్రణవి మహబూబాబాద్‌లోని ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసీ చదువుతుంది. మహారాష్ట్రలోని విదర్భలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి జూనియర్ మహిళా విభాగ పోటీలకు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ వార్తలను నమ్మొద్దు

● డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ

నీలగిరి, మే 8 : ద